ఆ రోజు దివ్యకెంతో ఆనందంగా ఉంది. మరో ప్రక్క ఏదో వెలితిగా కూడా ఉంది. తన ముందు ఇప్పుడు రెండు దారులు ఉన్నాయి. ఎవరో వచ్చి చేయూతనిచ్చి తను ప్రయాసకు లోనుకాకుండానే అమాంతంగా తీసుకుపోయి తనను అందలాలు ఎక్కించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఎవరినీ వరించని అదృష్టం తనని వరించిందంటే తనకు గర్వంగానే ఉంది. కానీ స్వయం శక్తితో ఆ ఎత్తు ఎదగగలను అనే నమ్మకముండి కూడా ఇతరుల మీద ఆధారపడడం ఎందుకో నచ్చలేదు.

గెలుపు - ఓటమి

కందుకూరి అప్పారావు

దివ్య ఎం.బి.బి.యస్. సెకండ్ ఇయర్ పూర్తి చేసింది. మూడు నెలల క్రితం వాళ్ల డాడీ దుబాయి నుండి వస్తే అందరూ కలసి సరదాగా గడుపుదామని బాబాయ్ వాళ్ల ఊరు వెళ్లినపుడు "నిన్ను చూడడానికి పెళ్లి వారొస్తున్నారు" అని అమ్మ చెప్పేవరకూ తను బాబాయ్ వాళ్ల ఊరు వచ్చి ఎంత తప్పు చేసిందో అర్థం కాలేదు. తనకి ఇష్టం లేకపోయినా అమ్మా నాన్నని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక పెళ్లి చూపుల తంతుకి తల వంచింది. అంతగా అయితే అబ్బాయి నచ్చలేదని చెప్పేద్దామనుకుంది. తీరా అబ్బాయి ఏ.సి. కార్‌లో, ఫుల్ సూటులో దిగేటప్పటికి తనకు ఇలాంటి సంబంధం మళ్లా రాదేమోననిపించింది. అబ్బాయి ఎర్రగా దబ్బపండులా ఉన్నాడు. ముఖంలో మంచి రిచ్‌నెస్ కనిపించింది. అమ్మాయి నచ్చిందన్న విషయం అబ్బాయి అక్కడే చెప్పేశాడు.

తరువాత దివ్యని అభిప్రాయం అడిగితే 'అంతా మీ ఇష్టం' అని తల్లిదండ్రులతో చెప్పి ఆదర్శప్రాయమైన కూతుళ్ల లిస్ట్‌లో తనూ ఒకర్తె అనే సర్టిఫికెట్ కొట్టేసింది. ఆ రోజు దివ్యని అందరూ వేనోళ్ల పొగిడారు.

అబ్బాయి కట్నం అడగలేదు. కోటీశ్వరుడి బిడ్డ, ఏకైక సంతానం. వందెకరాల కొబ్బరితోట, ఎనిమిది రొయ్యల చెఱువులకి వారసుడు. అయితే చదువు బి.ఏ.తోనే ఆపేశాడు. కుర్రాడు అంతగా దిగివచ్చి దివ్యను కోరుకోవడానికి బలమైన కారణం ఆమె అందం.

ఇంకా ఆలస్యమెందుకని మంచి ముహూర్తం చూసి నిశ్చయ తాంబూలాలు పుచ్చుకున్నారు. పెళ్లి సంబంధం ఖాయం చేసిన తరువాత డాడీ దుబాయి వెళ్లిపోయారు.

అదేం విచిత్రమో గానీ పెళ్లిచూపుల సందడిలో తన చదువు ఏమవుతుందోనన్న భయంగానీ, ఆ ఆలోచన గానీ రాలేదు ఆమెకు. ఒక్కసారి ఆ వాతావరణం నుండి బయటపడి కాలేజీ ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే తన నిర్ణయంలో ఏదో పొరపాటు కనిపించింది. కోటీశ్వరుడికి భార్య కాబోతున్నానని తన ఫ్రెండ్స్‌కి చెప్పినపుడు "చదువు పూర్తి కాకుండానే?" అనే ప్రశ్నకు జవాబు అప్పుడు వెదకడం మొదలు పెట్టింది. మనసు తర్జన భర్జనకు లోనయ్యింది. ఇటువంటి పరిస్థితులలో తనకు వచ్చిన మార్కులు ఇంకా ఇబ్బందికి లోను చేశాయి. తను క్లాస్ టాపర్. ఏ వైపు వెళితే తన కెరీర్ బాగుంటుందో అర్థం కావడం లేదు.



చదువు పూర్తి అయిన తరువాత పెళ్లి చేసుకొందామని సిగ్గు విడిచి అబ్బాయిని ఫోన్‌లో అడిగేసింది. కానీ అటునుండి వచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. దాంతో అహం దెబ్బతింది. పూర్తిగా రెండు రోజులు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. అమ్మ షాపింగ్‌కని ప్రక్కింటి పిన్నిగారితో బజారుకెళ్లింది. ఇదే మంచి సమయం అనుకొని లెటర్ పాడ్ తీసి ఉత్తరం వ్రాయడం మొదలెట్టింది దివ్య.

"డియర్ డాడ్!

ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకో తెలుసా? మీ పెద్ద కూతురుకి సెకండ్ ఇయర్‌లో క్లాస్ ఫస్ట్ వచ్చింది. కానీ ఎందుకో దుఃఖం నన్ను పీడిస్తోంది. నేనెంత సాధించినా బూడిదలో పోసిన పన్నీరే కదా అని అనిపిస్తోంది. నాకు మరికొన్ని నెలల్లో పెళ్లి అయిపోతుంది. అప్పుడు నా గెలుపు ఓటములతో ఎవరికీ ప్రమేయం ఉండదు. నా జీవితంలో వాటి నిర్వచనాలే పూర్తిగా మారిపోతాయి. అందరు ఆడపిల్లల్లాగే నేనూ ఆడపిల్ల పుడితే బాధ పడడం, మగవాడు పుడితే ఆనందిచడమూ, ఆ ఆనందంలో కొంత క్రెడిట్ భర్తకు ఇవ్వడమూ తప్పదు. గెలుపు ఓటములు నాకు పుట్టే పిల్లలు ఆడా? లేక మగా? అనే లాటరీ వరకే పరిమితమయిపోతాయి.

నేను టెన్త్ క్లాస్‌లో జిల్లా ఫస్ట్ వస్తే మీ అందరి ఆనందానికీ నేను కారణమయ్యాను. ఇంటర్మీడియట్‌లో స్టేట్ ర్యాంకు వస్తే మీరంతా ఎంతో ఉప్పొంగిపోయారు. నాకు ఎం.బి.బి.యస్.లో సీటు వచ్చినపుడు మీ పొంగుకి అంతం లేదు. నాకంటూ ఒక గుర్తింపుని, వ్యక్తిత్వాన్ని సృష్టించుకొని నా భర్త గెలుపు ఓటములకే నా ఆనందాన్ని కానీ, దుఃఖాన్ని కానీ పరిమితం చేసుకోవాలంటే నా ఆత్మాభిమానం అడ్డొస్తోంది. ఆడపిల్లయినా, మగ పిల్లాడయినా సమానమే అని, అందరికీ తమ ప్రాధాన్యత కోసం పోరాడే హక్కుందని వాదించే మీరు, ఆలస్యమయినా ఇప్పటి నా నిర్ణయానికి అడ్డు చెప్పరనుకొంటున్నాను. నన్ను నేను పరిపూర్ణ వ్యక్తిగా నిరూపించుకోవాలంటే నా చదువు ఆపకూడదు. పెళ్లి జరిగితే నా చదువు సాగదు. ఇది ఏ కూతురూ తండ్రిని అడగకూడనిది అయినప్పటికీ అడుగుతున్నాను. ఈ పెళ్లి రద్దు చేయండి. నా చదువు పూర్తి కాని పక్షంలో మీరు తండ్రిగా ఓడిపోయారని

రహస్యం

కమలని అడిగింది విమల -

"నీ బట్టలు అంత తెల్లగా ఉంటాయి... ఎలా ఉతుకుతావు?"

"ఏమో... నాకేం తెలుసు మా ఆయనను అడగాలి."

కె.వి. మధుసూదనరావు (కాకినాడ)

భావిస్తాను. తండ్రిగా ఫెయిలయితే మళ్లీ పరీక్ష ఉండదని మీరే చెప్పినట్లు గుర్తు. ఇంతకంటే వ్రాయడాని కింకేమీ లేదు. మీ సమాధానం కోసం ఎదురుచూస్తుంటాను.

ఇట్లు

మీ ప్రియ పుత్రిక

దివ్య"

వ్రాసిన ఉత్తరాన్ని మళ్లీ చదువుకుంది. ఇప్పుడు ఎంతో రిలీఫ్‌గా ఉంది. ఉత్తరాన్ని మడిచి కవర్‌లో పెట్టి అతికిద్దామని గమ్ బాటిల్ అందుకుంటు న్నపుడు "పోస్ట్" అంటూ పోస్ట్‌మాన్ ఇచ్చిన ఉత్తరాన్ని అందుకొని చూస్తే డాడీ దగ్గర నుండి అమ్మకు అడ్రస్ చేస్తూ వ్రాసిన ఉత్తరం అది. సాధారణంగా ఆ ఇంట్లో ఒకరి ఉత్తరాలు ఇంకొకరు చదవరు. కానీ అందులో ఏముందోనన్న ఆలోచన తనని నిలువనీయలేదు. తప్పకుండా తన పెళ్లి ప్రస్తావన ఉంటుందని బలంగా అనిపించింది. అందుకే మనసు నాపుకోలేక ఉత్తరాన్ని చించి చదివింది.

"ప్రియమైన పార్వతికి,

నీ ఉత్తరం అందింది. వివరాలు తెలిశాయి. తన పెళ్లి విషయంలో దివ్య తర్జన భర్జన పడుతోందని వ్రాశావు. అది చిన్న పిల్ల. చదువే లోకమనుకొంటోంది. మనమూ అలాగే పెంచాము. ఎందుకంటే చదువు, అందం చూసి ఎవరైనా మంచి కుర్రాడు పెళ్లికి ముందుకొస్తాడని. మన ఆశ ఫలించింది. నా కుతురు ఎటువంటి ఒడిదుడుకులకూ లోను కాకుండా హాయిగా జీవితాన్ని గడపాలని నా కోరిక. అత్తమామలను చూసుకోవడం తప్ప వేరే బాదరబందీ లుండవు. ప్రతి చిన్న పనికీ పనివాళ్లున్నారు. ఆ ఇంట్లో నా కూతురు సుఖపడుతుంది. కుర్రాడికి మనమను కొన్నట్లు పెద్ద చదువులు లేకపోతేనేం బాగా సంపాదించగల తెలివితేటలూ, అవకాశాలూ ఉన్నాయి. చూడు నేను ఎంత చదువుకొన్నా, డబ్బు కోసం మిమ్మల్నందర్నీ వదిలి దుబాయి వచ్చాను. నేనిక్కడ, మీరంతా అక్కడ! మనలాగా మనమ్మాయి డబ్బు వేటలో సతమతమవ్వడం నాకు ఇష్టం లేదు. హాయిగా ఉన్న ఊళ్లో ఉంటూ ఇద్దరూ ఎప్పుడూ చిలకా గోరింకల్లాగా ఉండాలని నా కోరిక. 'పోనీ ఈ సంబంధం కాన్సిల్ చేసెయ్యండి' అని వ్రాశావు. మనకు మళ్లీ ఇటువంటి సంబంధం రావడం అసాధ్యం. ఇంత మంచి అవకాశాన్ని వదిలేస్తే నేను తండ్రిగా ఫెయిల్ అయినట్లే. నీ కిదివరకే చెప్పాను. తండ్రిగా ఫెయిలయితే మళ్లీ పరీక్ష ఉండదని. కనుక పెళ్లి రద్దు విషయం మాటాడకు. పాపకి నా ఆశీర్వాదాలు అందజేయి.

ఇట్లు

సి.యస్. మూర్తి"

చించిన కవరులో నున్నదీ కాగితమే, అతికించని కవరులో నున్నదీ కాగితమే. కానీ వాటిలోని విషయాలే విరుద్ధం. ఇంతకీ ఆ తండ్రి గెలిచనట్లా! ఓడినట్లా!

స్టేజి మీద అమ్మాయి

నేటి మేటి నటుడు 'నట సమ్రాట్' అక్కినేని నాగేశ్వరరావు 1935 నుంచి 1943 వరకూ రంగస్థలం మీద ఆడవేషాలు ధరించి అందరినీ ఆకర్షించారు. ఒకసారి తెనాలిలో నాటక ప్రదర్శన ఇచ్చి రైల్లో గుడివాడకు తిరిగి వెళ్తుండగా అదృష్టం ఆయన్ను వెతుక్కుంటూ వచ్చింది. సరిగ్గా ఆ కంపార్ట్‌మెంట్‌లోనే ఘంటసాల బలరామయ్య ప్రయాణిస్తూ నాగేశ్వరరావును చూశారు. అప్పట్లో ఆయన 'సీతారామ జననం' నిర్మిస్తున్నారు. వెంటనే రాముని పాత్రకు నాగేశ్వరరావును బుక్ చేశారు.

ఇంత సులభంగా చిత్రాలలో ప్రవేశించటం అన్నది ఒక్క అక్కినేని విషయంలోనే జరిగిందన్నది మాత్రం నిప్పులాంటి నిజం!

సేకరణ: **అట్లూరి శరత్‌బాబు**

సిద్ధ గణపతి ఉపాసకులకు

చూపే సిద్ధ అద్భుత సంకట హరణ ఉంగరాన్ని, దేవీ ప్రతిమను, మీకోర్కెలు తీరటం కొరకు విశిష్ట పూజలు చేసి మీకు [redacted] అందిస్తున్నాం.

దీనిని ధరించినా లేదా మీదగ్గర వుంచుకున్నా, మీరు తప్పని సరిగా మీ ప్రేమికుల ప్రియమైన వారి మనస్సును గెలుచుకుంటారు. వ్యాపారంలో విజయం సిద్ధిస్తుంది, పరీక్షలో ఉత్తీర్ణులవుతారు. రుణవిముక్తులవుతారు. కేసులలో విజయం సాధిస్తారు. ఉద్యోగం వస్తుంది. రాయిలాంటి పురుషుడు లేదా స్త్రీలను జయిస్తారు. అంటే మీరు అన్నిరంగాలలో విజయం సాధిస్తారు.

మీరు ఎంటనే మీకోరిక, నమస్యలను తెల్పండి

GANAPATHI ASHRAM(ది/3)
P.O. LAL BIGHA (GAYA)